


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 11-02-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 122 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# సినీ పరిశ్రమ కోసం మంచి పాలసీ తెస్తాం

- సినీ పరిశ్రమ విశాఖ రావాలి.. - అందరికీ న్యాయం జరిగేలా టికెట్ ధరలు
- ఏపీలో సినిమా పరిశ్రమ నిలబడేలా అన్ని రకాల ప్రోత్సాహకాలు
- సినిమా పరిశ్రమకు స్టూడియోలతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తాం
- పెద్ద సినిమా, చిన్న సినిమా ఏదైనా ఐదో షోకు అనుమతి ఇస్తాం

సినీ ప్రముఖులతో సీఎం జగన్



అమరావతి: సినిమా పరిశ్రమ విషయంలో మంచి పాలసీ తీసుకురావాలని తమ ప్రభుత్వం భావిస్తోందని ఏపీ సీఎం జగన్ అన్నారు. ఆ పాలసీ ద్వారా పెద్ద, చిన్న సినిమాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో గత కొద్దికాలంగా కసరత్తు జరుపుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే అందరి అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని ఓ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కమిటీ తరచూ సమావేశమై వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను తనతో పంచుకున్నట్లు తెలిపారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సినీ ప్రముఖులతో జరిగిన భేటీలో సీఎం జగన్ పలు అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు.. ప్రభుత్వ ఆలోచనలను సీఎం వారికి వివరించారు.

**భారీ బడ్జెట్ సినిమాలకు వారంపాటు ప్రత్యేక ధరలు..**

"సినీ పరిశ్రమలో ఉన్న కొన్ని లోపాలను పూర్తిగా సరిదిద్దుకుని.. ఇండస్ట్రీ నిలబడేందుకు ఓ మంచి వ్యవస్థను క్రియేట్ చేసే ఉద్దేశంతో అడుగులు వేశాం. ఏ సినిమాకైనా, ఎవరి తరువాయి 2లో..



## శుభం కార్డు పడినట్లే..

**ఈ నెలాఖరుకు జీవో వస్తుందని భావిస్తున్నాం: చిరంజీవి**

అమరావతి: సీఎం జగన్ నిర్ణయం తమను ఎంతో సంతోష పరిచిందని ప్రముఖ సినీ నటుడు చిరంజీవి అన్నారు. టికెట్ ధరలకు సంబంధించి శుభం కార్డు పడినట్లు తాము భావిస్తున్నామని చెప్పారు. చిన్న సినిమాల ఐదోషోకు అనుమతించడం శుభపరిణామమని చెప్పారు. సీఎం జగన్‌తో సినీ ప్రముఖుల భేటీ అనంతరం సినీ ప్రముఖులు మీడియాతో మాట్లాడారు. "సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, మా ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన తరువాయి 2లో..

## ఏపీలో ఉగాది నుంచే కొత్త జిల్లాల్లో

# పాలన ప్రారంభం

**ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



అమరావతి: ఉగాది నుంచి కొత్త జిల్లాల్లో పాలన ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్లానింగ్, రెవెన్యూ, హోంశాఖ అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త జిల్లాల్లో అధికారుల విధులకు సంబంధించి మంత్రులు, అధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఉగాది నుంచే కలెక్టర్లు, ఎస్పీలు విధులు నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. ప్రస్తుత కలెక్టర్లు, ఎస్పీలను కొత్త జిల్లాలకు పంపాలని సీఎం అధికారులను ఆదేశించారు. కొత్త జిల్లాలపై తుది నోటిఫికేషన్ వచ్చిన రోజు నుంచే పాలన నిర్వహించాలని సీఎం సూచించారు. ఓఎస్డీ హోదాలో కొత్త జిల్లాలకు ప్రస్తుత కలెక్టర్లు, ఎస్పీలే ఉంటారని సీఎం తెలిపారు. "కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలి. పాలన ప్రారంభమైన తర్వాత ఎలాంటి అయోమయం ఉండకూడదు. దీనికోసం సన్నాహకాలను చురుగ్గా, వేగంగా... సమర్థవంతంగా మొదలుపెట్టాలి. ఉగాది నాటికి కొత్త జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఆయా జిల్లాల కేంద్రాల నుంచి పని చేయాలి. ఉద్యోగుల విభజన, మౌలిక సదుపాయాల ఏర్పాటు, అవసరమైన భవనాల సిద్ధం చేయాలి. కొత్త భవనాల నిర్మాణంపై ప్రణాళికలు ఖరారు చేయాలి. అభ్యంతరాల విషయంలో హేతుబద్ధత ఉన్నప్పుడు దానిపై నిశిత పరిశీలన చేయాలి. నిర్ణయం తీసుకునే ముందు వారితో మాట్లాడటం చాలా ముఖ్యం" అని సీఎం జగన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కొత్త జిల్లాల మ్యాపులు, జిల్లా కేంద్రాల నిర్ణయం వెనుక తీసుకున్న ప్రాధాన్యతలను అధికారులు సీఎంకు వివరించారు. కొత్త జిల్లాల ప్రతిపాదనలపై వస్తున్న అభ్యంతరాలు, సలహాలు, సూచనలు నిశితంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు. స్థానిక సంస్థల (జిల్లా పరిషత్‌ల విభజన) విషయంలో కూడా అనుసరించాల్సిన విధానాన్ని న్యాయపరంగా, చట్టపరంగా పరిశీలించి తగిన ప్రతిపాదనలు తయారు చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై వస్తున్న అభ్యంతరాలు, ప్రజల నుంచి వచ్చిన సలహాలు, సూచనలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 13 జిల్లాలను పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 26 జిల్లాలను ఏర్పాటు తరువాయి 2లో..

## శ్రీవారి దర్శన టికెట్లు పెంచాలని

# తితిదే నిర్ణయం

తిరుమల (విజయభాను న్యూస్) : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శన టికెట్ల సంఖ్య పెంచాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే)నిర్ణయించింది. కరోనా తగ్గుముఖం పట్టడంతో దర్శన టికెట్ల పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు తితిదే ఈవో జవహర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 16 నుంచి తిరుపతిలో సర్వదర్శనం టికెట్లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. కరెంట్ బుకింగ్ ద్వారా రోజుకు 10వేల టికెట్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు. ఈ నెల 16న ఉదయాస్తమాన సేవా టికెట్లు విడుదల చేస్తామన్నారు. తితిదే ప్రాణదాన ట్రస్టుకు తరువాయి 2లో..

# సివిల్స్ అభ్యర్థులకు సడలింపులు లేవు

**- రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వయోపరిమితి, నిర్ణీత అటెంప్ట్స్‌కు సంబంధించి ఎలాంటి సడలింపులు ఇచ్చే ప్రతిపాదన లేదని పీఎంవో శాఖ మంత్రి జితేంద్ర సింగ్ గురువారం రాజ్యసభలో ప్రకటించారు. కోవిడ్ మహమ్మారి నేపథ్యంలో 2020లో యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అదనపు అటెంప్ట్స్‌కు అవకాశం కల్పించవలసిందిగా సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని కోరిందా అని తరువాయి 2లో..

# ఆన్‌లైన్ క్రీడల క్రమబద్ధీకరణపై అధ్యయనం

న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : దేశంలో ఆన్‌లైన్ ఫాంటసీ క్రీడల ప్లాట్‌ఫార్మ్‌ల క్రమబద్దీకరణకు జాతీయ స్థాయిలో అమలు చేయవలసిన మార్గదర్శకాలపై నీతి అయోగ్ రూపొందించిన ముసాయిదా ప్రతిపాదనలపై వివిధ మంత్రిత్వ శాఖవు అధ్యయనం చేస్తున్నట్లు క్రీడా శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ చెప్పారు. రాజ్యసభలో గురువారం విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ దేశంలో ఫాంటసీ క్రీడలు వాటితో అనుబంధమైన ఫ్లాంట్‌ఫారంలను ఆవిర్భవిస్తున్న రంగంగా పరిగణిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

దేశంలో ఫాంటసీ క్రీడలకు నానాటికీ పెరుగుతున్న ఆదరణ, క్రీడల ప్రోత్సాహంలో వాటి పాత్రను ప్రభుత్వం గుర్తించిందా అన్న ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం తెలిపారు.

# జాతీయ ఓటర్ల అవగాహనా కార్యక్రమం

## ఈ నెల 25 నుండి మార్చి 15 వరకు

**రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్స్ అధికారి విజయానంద్**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఎన్నికల కమీషన్ నిర్వహిస్తున్న జాతీయ ఓటర్ల అవగాహన కార్యక్రమం పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్స్ అధికారి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఓటర్లు చేర్పులు, తొలగింపులు, తదితర వాటిపై విజయవాడ నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ వారు ఓటరు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, అందులో 5 రకాల పోటీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 25 నుండి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయాలన్నారు. పోటీలకు విద్యా సంస్థలు, యూనివర్సిటీలు, ప్రొఫెషనల్స్, ప్రజలంతా పోటీలలో పాల్గొనవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలు ఆన్లైన్ లో నిర్వహించబడునని పూర్తి సమాచారం కోసం ఎన్నికల కమిషన్ వారి www.eci.gov.in వెబ్సైట్ ను చూడవలసినదిగా ఆయన తెలిపారు.

జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున మాట్లాడుతూ యూనివర్సిటీలో విద్యార్థులు, అందిరకీ జాతీయ ఓటర్ల అవగాహనా కార్యక్రమం వివరాలు పై చర్యలు చేపడతామని కలెక్టర్ వివరించారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఉప కలెక్టర్లు గున్నయ్య, విశ్వేశ్వరరావు, ఎస్.డి. అనిత, పద్మలత, ప్రమీల గాంధి, హేమలత, ఎంవి సూర్యకళ, తదితరులు పాల్గొన్నారు.





# సచివాలయాల ఉద్యోగులకు డ్రెస్ కోడ్ అమలు

**- పురుషులకు లైట్ బ్లూ కలర్ చొక్కా, క్రీమ్ కలర్ ప్యాంట్**

**- మహిళలకు లైట్ బ్లూ కలర్ టాప్, క్రీమ్ కలర్ పైజామా, చున్నీ**



అమరావతి: ప్రజల సౌకర్యార్థం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం డ్రెస్ కోడ్ అమలు చేయబోతుంది. మొత్తం 19 కేటగిరీల ఉద్యోగులు పనిచేస్తుండగా.. అందులో మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఎనర్జీ అసిస్టెంట్‌లు మినహా మిగిలిన వారికి యూనిఫామ్ అందిస్తోంది. పురుష ఉద్యోగులు లైట్ బ్లూ కలర్ చొక్కా, క్రీమ్ కలర్ ప్యాంట్ ధరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలుబిసులభంగాబిగుర్తించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు, విధుల పట్ల నిబద్ధతతను పెంపొందించేందుకు యూనిఫామ్ ఉపయోగపడుతుందని, ప్రజలు కూడా వీరిని సులభంగా గుర్తించే అవకాశం లభిస్తుందని అధికారులు వివరించారు. తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలనే ఆదేశాలను ప్రభుత్వం ఇంకా జారీ చేయలేదని.. ప్రజల సౌకర్యార్థం భవిష్యత్‌లో తప్పనిసరి చేసే అవకాశాలున్నాయని తెలిపారు.

# నిరుద్యోగ యువతతో ప్రభుత్వం చెలగాటం



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలని యువత ఉపాధి అవకాశాలు కల్పించి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని విద్యార్థి సంఘాల జెఏసీ ఆధ్వర్యంలో గురువారం జరుగుతున్న చలో కలెక్టరేట్ ముట్టడి భాగంగా ముందస్తుగా ఏ ఐ వై ఎఫ్ నగర ఉపాధ్యక్షులు ఎన్. మధు. ను హెచ్ బి కాలనీ ఇంటి వద్ద అరెస్టు చేసి ఎంవిపి పోలీస్స్టేషన్కు తరలిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, పోలీసులు సిబ్బంది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ప్రజలపై భారాలు మోపుతున్నారు

**- ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా దేశ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం**

**- సంక్షేమ పథకాలు ముసుగులో ఎక్కడ దొరికితే అక్కడ అప్పులు రాష్ట్రాన్ని దివాళా చేస్తున్న వైసిపి ప్రభుత్వం**

**- సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి ఎం. పైడిరాజు**




విశాఖపట్నం (విజయభాను న్యూస్): పెంచిన ఆస్థి చెత్త పన్నులు రద్దు చేయాలని, అస్తవ్యస్తంగా ఉన్న రహదారులు వెంటనే పునర్నిర్మించాలి, విశాఖ ఉక్కు, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పారిశ్రామిక వేత్తలకు అమ్మకాలు ఆపాలని గురువారం విశాఖ నగరంలో పాత నవరంగ్ సినిమా హాలు వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుండి పూర్ణమార్కెట్ అలంకార్ సినిమా హాలు మీదగా దుర్గాలమ్మ గుడి వరకు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశ ప్రజలను పూర్తిగా మోసం చేస్తున్నారని 2015-16 బడ్జెట్లో దేశ ప్రజలకు రానున్న ఐదు సంవత్సరాల కాలంలో 6 కోట్ల ఇల్లు నిర్మించి 24 గంటలు విద్యుత్ మంచినీరు పారిశుద్ధ్యం ఇబ్బంది లేకుండా చేస్తామని అప్పటి ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంటులో చెప్పారని, రైతులు ఆదాయం రెట్టింపు చేస్తామని దేశంలో ఉన్న 22 వేలు మార్కెట్ యార్డులను ఎలక్ట్రానిక్ యార్డులుగా చేస్తామని, సిల్క్ ఇండియా, స్టార్ట్ ఇండియా, సౌండ్ ఇండియా, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, న్యూ ఇండియా, స్వచ్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్ లాంటి నినాదాలతో మోసం చేసి ఇప్పుడు అమృత్ కాల్ అని కొత్త నినాదం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను పారిశ్రామిక వేత్తలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు.

రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పి అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని దివాళా తీస్తున్నారని అన్నారు. లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు ఇంకా స్వాధీనం చేయకుండానే 4వేల కోట్ల రూపాయలు అప్పులు తెస్తున్నారని రోడ్లు మరమ్మత్తులు పేరు జెప్పి ఇంకో 2వేల కోట్లు రూపాయలు అప్పు తెస్తున్నారని, సంవత్సరం క్రిందట రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించవలసిన పి ఎఫ్ భీమా గ్రాడ్యుటీ సొమ్ము పాతిక వేల మందికి 2100కోట్లు రూపాయలు చెల్లిచలేదని, బడ్జెట్లో కేంద్ర ఆంధ్రప్రదేశ్ కి మొండి చెయ్యి చూపిన అడగలేని పరిస్థితిలో రాష్ట్ర పాలకులు ఉన్నారని అన్నారు.

సీపీఐ నాయకులు ఎం మన్మధరావు, ఎం శ్రీనివాసరావు, బి సాంబయ్య ఎం ఆదినారాయణ, ఎం కృష్ణ కె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డ్ లో స్వచ్ఛ సర్వేక్షన్-2022 పై అవగహన




మధురవాడ (విజయభాను న్యూస్) : స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత మరియు స్వచ్ఛతపై అవగహన కలిగి ఉండాలని జీవీఎంసీ చీఫ్ విప్ 6 వ వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ లక్ష్మి ప్రియాంక అన్నారు. మహా విశాఖ జోన్-2 పరిధిలో కమిషనర్ బొడ్డేపల్లి రాము ఆధ్వర్యంలో 6వ వార్డు ఆర్.హెచ్.కాలనీ లో స్వచ్ఛ సర్వేక్షన్-2022తడి,పొడి చెత్తల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 6వ వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి లక్ష్మీ ప్రియాంక ముఖ్య అతిధిగా హాజరై ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు అనంతరం జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు,వాలంటీర్లు,ఆర్.పి. లు,స్వయం సంఘలతో కలిసి ఆర్.హెచ్.కాలనీ వీధులలో పర్యటించి ప్రజలకు తడి,పొడి,ప్రమాదకర చెత్తల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి లక్ష్మీ ప్రియాంక నివాసితులతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారవేయడం నేరమని, ఇళ్ల వద్దే చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య వాహనాలకు అందించాలని కోరారు. అలాగే ఇళ్లల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రజలకుసీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో జోనల్ శానిటరీ సూపర్వైజర్ కె.వి.రమణ,శానిటరీ ఇన్స్పెక్టర్ సంతోష్, సి.ఓ. విజయలక్ష్మి,సానిటరీ సిబ్బంది, వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాదె రోసిరెడ్డి, ఈ.ఎన్.ఎస్ చందరావు,వార్డు అధ్యక్షులు బొట్టఅప్పలరాజు, పిల్ల సత్యనారాయణ,పిల్ల రమణబాబు,గుంటుబోయిన సంజీవ్ యాదవ్,పోతిన ప్రసాద్, మంచు లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక చర్యల పై సీపీఐ ప్రచారం

మధురవాడ (విజయభాను న్యూస్) : విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగం లొనే కొనసాగించాలని, పెంచిన ఇంటి పన్నులు, చెత్త పన్నులు రద్దు చేయాలని, అస్తవ్యస్తంగా ఉన్న రహదారులన్నింటినీ పునఃనిర్మించాలి డిమాండ్ చేస్తూ సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు ఆధ్వర్యంలో గురువారం మధురవాడలోగలమల్లయ్యపాలెం, నగరంపాలెం గ్రామాలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వెతిరేక విధానల పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ జాతీయ రహదారి నుండి నగరంపాలెం రహదారి నిర్మాణానికి ఇంకా ఎంత కలం కావాలని సూటీగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మధురవాడ లో అధాని గ్రూపుకు కేటాయించిన130 ఎకరాలలో 25వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీకి నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం తో సహా దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పారిశ్రామిక వేత్తలుకు కట్టబెడుతుందని,రాష్ట్రంలోని వైకాపా సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి తోస్తుందని విమర్శించారు. కేంద్ర,రాష్ట ప్రభుత్వాల ప్రజా వెతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రచార ఆందోళనా కార్యక్ర మంలో ఆయనతో పాటు సీపీఐ నగర కార్యవర్గ సభ్యురాలు ఎం.డి.బేగం, స్థానిక పార్టీ నాయకులు కొల్లి మేఘూరావు, వి. సత్యనారాయణ ,ఎం ఎస్ పాత్రుడు, త్రినాద్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.




మొదటి పేజీ తరువాయి

# సినీ పరిశ్రమ కోసం మంచి పాలసీ తెస్తాం



సినిమాకైనా ఒకే రేటు ఉండాలి. ప్రాథమికంగా ఒక ప్రాతిపదిక లేకుంటే ఎక్కువ, తక్కువ వసూళ్లు జరుగుతాయి. నేను, చిరంజీవి గారు కలిసి కూర్చొని దీనిపై చాలాసేపు విస్తృతంగా చర్చించాం. అందరికీ న్యాయం జరిగేలా మంచి ధరలు తీసుకొచ్చే ప్రయత్నం చేశాం. హీరో, హీరోయిన్, దర్శకుడు పారితోషికం వంటి అంశాలలను పరిగణనలోకి తీసుకోకుండానే నిర్మాణ వ్యయం పరంగా కొన్ని భారీ బడ్జెట్ సినిమాలు కూడా ఉన్నాయి. ఆ తరహా సినిమాలు చేయడంలో రాజమౌళి నిపుణుడు. అటువంటి సినిమాలను ప్రత్యేకంగా చూడాలి. అలా చూడకపోతే భారీ టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఖర్చుతో చేయడానికి ఎవరూ ముందుకు రారు. అలాంటి సినిమాలకు వారం రోజుల పాటు కచ్చితంగా ప్రత్యేక ధరలు నోటిఫై చేసే విధంగా ట్రీట్ చేయాలని చెప్పాం. రాష్ట్రంలో షూటింగులు ప్రమోట్ చేసేందుకు కొంత పర్సంటేజ్ కేటాయించాం. కనీసం ఎంతశాతం షూటింగు ఏపీలో చేయాలన్నదానిపై మంత్రి పేర్ని నాని ఇప్పటికే దర్శకులు, నిర్మాతలతో మాట్లాడారు. వారందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కనీసం 20 శాతం పెడతామని నాతో చెప్పారు.

**తెలంగాణతో పోలిస్తే ఆంధ్రా కంట్రిబ్యూషన్ ఎక్కువ..**

తెలంగాణతో పోలిస్తే సినీ పరిశ్రమకు ఆంధ్రా ఎక్కువగా ఆదాయం కంట్రిబ్యూట్ చేస్తోంది. తెలంగాణ 35-40 శాతం అయితే. ఆంధ్రా 60 శాతం వరకు కంట్రిబ్యూట్ చేస్తోంది. ఏపీలో జనాభా, ప్రేక్షకులు, థియేటర్లు ఎక్కువ. ఆదాయపరంగానూ ఏపీ నుంచి ఎక్కువగా వస్తుంది. వాతావరణం కూడా బాగుంటుంది.

**సినీ పరిశ్రమ విశాఖ రావాలి..**

సినీ పరిశ్రమ నెమ్మదిగా విశాఖపట్నం రావాలి. అలా వచ్చేందుకు దృష్టి పెట్టండి.. అందరికీ అక్కడ స్థలాలు ఇస్తాం. స్టూడియోలు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తే వాళ్లకు విశాఖలో స్థలాలు ఇస్తాం. అక్కడ జూబ్లీహిల్స్ తరహా ప్రాంతాన్ని క్రియేట్ చేద్దాం. విశాఖ బిగ్గెస్ట్ సిటీ.. కాస్త పుష్ చేయగలిగే అవకాశాలున్న నగరం. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌తో విశాఖ పోటీపడగలదు. మనం ఓన్ చేసుకోవాలి. మనందరం అక్కడికి వెళ్లాలి. ఇవాళ కాకపోయినా పదేళ్లకో.. పదిహేనేళ్లకో మహానగరాలతో పోటీ పడుతుంది. దీనికి ముందడుగు పడాలంటే సినీ పరిశ్రమ ముందుకు రావాలి. అందరూ దీన్ని పరిగణనలోకి తీసుకోవాలి. అందరికీ ఇళ్ల స్థలాలతో పాటు స్టూడియోలకు కూడా స్థలాలు ఇస్తానని నా వైపు నుంచి విజ్ఞప్తి చేస్తున్నా" అని జగన్ చెప్పారు.

# సివిల్స్ అభ్యర్థులకు సడలింపులు లేవు

వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు.

కోవిడ్ కారణంగా సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు వయోపరిమితి, నిర్ణీత అటెంప్ట్ విషయంలో సడలింపు ఇచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ కొందరు సివిల్స్ అభ్యర్థులు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేసినట్లు మంత్రి తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు జారీ చేసిన తీర్పులను పరిశీలించిన అనంతరం అభ్యర్థుల వయోపరిమితి సడలింపు, అదనపు అటెంప్ట్‌కు అవకాశం కల్పించేలా నిబంధనలలో మార్పు తీసుకురావడం సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. పైన తెలిపిన కారణాల నేపథ్యంలో సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సడలింపులు ఇచ్చే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని మంత్రి స్పష్టం చేశారు.

## ఏపీలో ఉగాది నుంచే కొత్త జిల్లాల్లో

# పాలన ప్రారంభం

చేస్తూ గత నెల 25న నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తూ చర్యలు చేపట్టింది. కొత్త జిల్లాల ఏర్పాటుపై పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. కడపలో రాయచోటిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని అన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. అనంతపురం జిల్లాలో పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించారు. దీంతో హిందూపురంలో ఆందోళనలు మొదలయ్యాయి. అన్ని సదుపాయాలు ఉన్న హిందూపురంను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలు ఉద్యమిస్తున్నాయి. నోటిఫికేషన్ జారీ చేసిన 30 రోజుల్లోగా జిల్లాల ఏర్పాటుపై అభ్యంతరాలు, సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రభుత్వం తెలిపింది. ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలిస్తున్నారు.

## శ్రీవారి దర్శన టికెట్లు పెంచాలని తితిదే నిర్ణయం

రూ.కోటి విరాళమిచ్చిన వారికి ఉదయాస్తమాన టికెట్లు జారీ చేస్తామన్నారు. తితిదే వెబ్‌సైట్ ద్వారా ఉదయాస్తమాన సేవా టికెట్ల బుకింగ్‌కు ప్రత్యేక పోర్టల్ తీసుకొస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా విరాళమిచ్చి ఉదయాస్తమాన సేవా టికెట్ పొందవచ్చని తితిదే ఈవో వివరించారు.

## శుభం కార్డు పడినట్లే..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. అటు సామాన్య ప్రజలకు, ఇటు ఇండస్ట్రీ వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో గతంలో నేను చర్చించిన అంశాల సారాంశాన్ని దృష్టిలో ఉంచుకుని సీఎం మట్లాడారు. అందరికీ లాభదాయకంగా ఉండేలా ఆయన తీసుకున్న నిర్ణయం సంతోషపరిచింది. పరిశ్రమ చక్కగా ఉండాలంటే చిన్న సినిమా నిర్మాతలు, దర్శకులు బాగుండాలి. ఈ ఉద్దేశంతో ఐదో షోకు మేము అనుమతి కోరగా.. సీఎం ఆమోదం చెప్పారు. ఈ రోజు దేశవ్యాప్తంగా తెలుగు సినిమాలకు గొప్ప కీర్తి లభిస్తోంది. అందుకు కారణమైన భారీ బడ్జెట్ చిత్రాలకు ప్రత్యేకించి వెసులుబాటు కోరగా.. దానిపై మరోసారి కమిటీతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని అన్నారు. తెలంగాణలో చిత్రపరిశ్రమ అభివృద్ధి చెందిన విధంగా ఏపీలోనూ సినిమా వృద్ధి చెందాలని ముఖ్యమంత్రి అన్నారు. అందుకు కావాల్సిన ప్రోత్సహాన్ని అందిస్తానని కూడా చెప్పారు. వైజాగ్‌ని సినిమా షూటింగ్స్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. అందుకు మేము సైతం మా వంతు సహకారం అందిస్తామని చెప్పాం. ఈ చర్చల విషయంలో ముందు నుంచి మాకు ఎంతో మద్దతుగా నిలిచిన మంత్రి పేర్ని నానికి ధన్యవాదాలు. నాని చొరవ వలనే ఈ సమస్యకు త్వరితగతిన శుభం కార్డు పడిందనుకుంటున్నా. ఇకపై ఎలాంటి సమస్య వచ్చినా చర్చలతో సామరస్యంగా పరిష్కరించుకుంటాం. ఈ నెల మూడో వారంలోపు సినీ పరిశ్రమకు సంబంధించిన జీవో వచ్చే అవకాశం ఉంది" **- చిరంజీవి**

"సినీ పరిశ్రమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, చర్చలు నిర్వహించేలా చొరవ తీసుకున్నందుకు చిరంజీవికి ధన్యవాదాలు. గత ఆరు నెలల నుంచి తెలుగు చిత్ర పరిశ్రమ అయోమయ వాతావరణంలో ఉంది. ఈ రోజుతో పెద్ద రిలీఫ్ వచ్చింది. పేర్ని నాని, సీఎం జగన్‌కు ధన్యవాదాలు. వారం, పది రోజుల్లో గుడ్ న్యూస్ వింటాం"

**- మహేశ్‌బాబుతంతంత**

# 13న ఘంటసాల స్వర నీరాజనం

## - పోస్టర్ ఆవిష్కరించిన డీఐజీ రంగారావు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ఘంటసాల 48వ వర్ధంతి సందర్భంగా ఈనెల 13న ఘంటసాల స్వర నీరాజనం పేరిట నిర్వహిస్తున్న సంగీత విభావరిని జయప్రదం చేయాలని విశాఖ రేంజ్ డీఐజీ ఎల్.కె.వి రంగారావు కోరారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసిషన్ ఆధ్వర్యంలో 13 న సాయంత్రం 6 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో జరగనున్న కార్యక్రమ వివరాలతో రూపొందించిన వాల్ పోస్టర్ ను గురువారం ఉదయం సిరిపురం లోని డీఐజీ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఎన్.కె మహంతి మాట్లాడుతూ ఇరవై తొమ్మిదేళ్ల క్రితం స్థాపించబడిన ఈ సంస్థ ఈ ఏడాది ప్రముఖ గాయకుడు, న్యూ రోషన్ లాల్ ఆర్కెస్ట్రా అధినేత కె. రాజేంద్ర ప్రసాద్ కు ఘంటసాల స్మారక పురస్కారం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వంశీ కృష్ణ శ్రీనివాస్, వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల తదితరులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ, కోశాధికారి కె.ఎస్ ప్రకాశరావు, సీనియర్ న్యాయవాది ఎస్.ఎస్.ఎన్. రాజు పాల్గొన్నారు.

# ఆజాదికా అమృత్ మహోత్సవ్

## రైతులకు అవగాహన లో వ్యవసాయాధికారి డి.ఏ రావు




నర్సీపట్నం (విజయ భాను న్యూస్) : పంట రుణాలపై అవగాహన సదస్సు పంట రుణాలపై అవగాహన మరియు అన్నదాత దేవో భవ సదస్సులు నిర్వహి స్తున్నట్లు వ్యవసాయ అధికారి డి.అప్పారావు తెలిపారు. మండలంలో గల చెట్టుపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో ఉన్న రైతులతో అన్నదాత దేవోభవ ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో.. వ్యవసాయ అధికారి అప్పారావు రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్మకం చేయడం వలన రైతులకు మేలు చేకూరుతుందని, ఈ పంట, పి యం కిసాన్, యంత్ర సేవా కేంద్రాలు గూర్చి తెలిపినారు. పంట రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించాలని , ప్రతి రైతు కూడా వారి వారి భాద్యతగా ఈ-పంట సీజన్ వారిగా ప్రతి సర్వే నెంబర్ ను నమోదు చేసుకోవాలని ఏ డి ఏ శ్రీనివాస్ తెలిపినారు. కార్యక్రమంలో వైస్ మ్ పి పి ఇన్నం రత్నం, వీఆర్వో బి. రామచంద్రుడు , పంచాయతీ కార్యదర్శికొండరావు, వి ఏఏ లక్ష్మణరావు, విహెచ్ ఏ అహల్య మరియు రైతులు పాల్గొన్నారు.

# జివియంసి ఉన్నత పాఠశాలలో

# సీసీ కెమెరాలు ప్రారంభించిన కెకె.రాజు



కంచరపాలెం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 50 వ వార్డు పరిధి మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ .కెమెరా లకు విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త , రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె .రాజు మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటుగా చక్కటి వాతవరణం కల్పించేందుకు ముఖ్య మంత్రి వైఎస్ .జగన్ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

విద్యార్థులకు విద్య పై ఆశక్తి పెంచేందుకు ఆయా పాఠశాలలను మోడ్రన్ పాఠశాలలుగా తీర్చి దిద్దడం జరిగిందని పెర్కొన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించిన పూర్వ విధ్యార్థులు ప్రభుత్వ పాఠశాల అబివృద్ధికి సహకరించడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు విద్యార్థులతో కొంత సమయం ముచ్చటించిన ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమాన్ని కార్పొరేటర్ లు వావిల పల్లి ప్రసాద్ , అనిల్ కుమార్ రాజు , విశ్వనాద్ రాజు , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను , పప్పల సునీతా , మాసాన్న లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# ఆధునీకరించిన న్యాయ కళాశాల హాస్టల్స్ ప్రారంభం

## - విద్యార్థులకు ఉపయుక్తంగా మౌలిక వసతుల కల్పన



న్యాయ కళాశాల హాస్టల్‌ను ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఏయూ (విజయభాను న్యూస్) : విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల విద్యార్థుల హాస్టల్స్ సమత, మమతలను పూర్తి స్థాయిలో ఆధునీకరించారు. వీటిని గురువారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ న్యాయ కళాశాల వర్సిటీకి ఎంతో కీలకమన్నారు. న్యాయమూర్తులను, న్యాయకోవిదులను ఈ కళాశాల అందించిందన్నారు. న్యాయ కళాశాలలో అత్యుత్తమ బోధన సిబ్బందిని కలిగి ఉందన్నారు. విద్యార్థి దశలో జీవితం ఎంతో కీలమన్నారు. క్రమశిక్షణాయుతంగా యువతరం ఎదగడానికి అనువైన పరిస్థితులను కల్పించడం జరుగుతుందన్నారు. ఉపాది అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించి పనిచేస్తున్నామన్నారు. విద్యార్థులు తమ అవసరాలను తెలియజేస్తే వారికి అవసరమైన సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. హాస్టల్స్‌లో టాయిలెట్స్ బ్లాక్‌ను పూర్తిస్థాయిలో మార్పు చేశారు. గదుల్లో అవసరమైన మరమ్మత్తులను చేసారు. వీటిని పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి విద్యార్థులకు అందు బాటులోనికి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి,న్యాయ కళాశాల చీఫ్‌వార్డెన్‌గా డాక్టర్ దాస్ సాతులూరి, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు, ఆచార్య వై.అబ్బులు, ఆచార్య పేటేటి ప్రేమానందం, ఏయూ ఇంజనీర్ శంకర రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఎల దీక్షకు సీపీఐ మద్దతు





గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ రెవెన్యూ విఆర్ఎలు పూర్వం నుండి రెవెన్యూ భూములపైన పూర్తిస్థాయి అవగాహనతో క్షేత్రస్థాయిలో పని చేయగలుగుతున్నారు. వీరి కష్టాలను గుర్తించాలని ఇప్పుడు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రచారంలో జీతాలు పెంచి మీ కుటుంబాలను ఆదుకుంటామని మాట ఇవ్వడం జరిగిందని, కానీ మాట నిలబెట్టుకునే ముఖ్య మంత్రిగారా లేక మాట పక్కన పెట్టే మంత్రిగారా వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. లేనిపక్షంలో అన్ని ప్రజా సంఘాలతో మరింత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ దీక్షలో వీఆర్ఏల మండల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి.రమణ,జి. లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సింహాద్రి నాధుని కి

# స్వర్ణ పుష్పార్చన నిత్యకళ్యాణం సేవలు





సింహాచలం (విజయభాను న్యూస్) : సింహగిరి పై వేంచేసి యున్న శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి 108 స్వర్ణ పుష్పలతో దేవస్థాన వేద పండితులచే వేదమంత్రాల నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ స్వర్ణ పుష్పార్చన కార్యక్రమం నిత్యసేవలు అయనటువంటి స్వామి కళ్యాణోత్సవ సేవలు వైదికులు వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేసి స్వర్ణ సంపెంగలతో అర్చన చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి సేవలో పాల్గొన్నారు వీరికి అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పిల్లలుకు ఒమిక్రాన్ పై అవగాహన



పరవాడ (విజయభాను న్యూస్) : పిల్లలుకు కోవిడ్ మరియు ఒమిక్రాన్ పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.అంధ్రాయూనివర్సిటీ మరియు ఎన్ .ఎస్ .ఎస్ విభాగం మరియు యూనిసెఫ్ హైదరాబాద్ వారి సహకారముతో కోవిడ్ మరియు ఒమిక్రాన్ నుండి చిన్నపిల్లలు,స్కూల్ పిల్లలు మరియు ప్రజలుకు అవగాహన కార్యక్రమాన్నీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంధ్రాయూనివర్సిటీ డాక్టర్ బి.అర్ .అంబేడ్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపిసర్ డాక్టర్ వి.విజయలక్ష్మి లాంచనంగా ప్రారంభించారు. కోవిడ్ రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తులు తెలియ పరిచారు. ఈకార్యక్రమంలో కాలేజిడీన్ అచార్యదాసరి సూర్యప్రకాష్ రావు,ప్లేస్ మెంట్ అపీసుర్ డాక్టర్ సీతామాణిక్యం, డాక్టర్ ఎల్ వి కృష్ణప్రసాద్ ,తథితర్లు పాల్గోన్నారు.ఈసందర్బంగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అపీసుర్ డాక్టర్ పల్లవి మాట్లడుతూ యూనిసెఫ్ వారి సహకారముతో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం నుండి పదిమంది స్వచ్ఛందకార్యకర్తలుతో ఇరవై ఐదు మంది మెంబర్లుతో ఈకార్యక్రమానికి నాందిపలుకుతూ మాస్కులుదరించడం,శానిటైజేషన్ తో చేతులు శుభ్రపరిచికోవడం, సామాజికదూరింపాటించడం వంటిఅంశాలుపై స్కూల్ విద్యార్దులుకు అవగాహన కల్పించడంతో గురువారం అంద్రా యూనివర్సిటీ స్కూల్ మరియు చినవాల్తేరులో గల ప్రాదమిక పాఠశాలలో పర్యటించారు.అలాగే శుక్రవారం ఇంటింటికీ శనివారం ప్రజాకూడలిలో తమ కార్యక్రమాలును విస్తరింపుచేస్తామనీ తెలిపారు, ఈకార్యక్రమంలో న్యాయకళాశాల విద్యార్ధులు మరియు రిసేర్చి స్కాలర్లు తథితర్లు పాల్గోన్నారు.

## జీవీఎంసీ 35 వ వార్డు సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో

# శ్రీ విజయ వినాయక ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 35 వ వార్డు సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో పూర్ణ మార్కెట్ ఆవరణలో శ్రీ విజయ వినాయక ఆలయం గురువారం భక్తుల కోలాహలం మధ్య ప్రారంభోత్సవం జరిగింది.

జివిఎంసి మేయర్ దంపతులు,దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ లు ముఖ్య అతిధులుగా హాజరై పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు ప్రారంభోత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు.

బీసీ సంఘం నాయకులు కొణతాల శ్రీనివాస్, కొప్పుల రామ్ కుమార్ వార్డ్ వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు,స్థానిక వ్యాపారులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# విజయభాను సంపాదకీయం

## హింసా ప్రవృత్తికి మూలమెక్కడ?

గాంధీజీ అహింసా సిద్ధాంతం చాలా విస్తృతమైంది. ఆచరణలోనే కాదు, ఆలోచనలో కూడా అహింసా సిద్ధాంతాన్ని ఆయన ప్రవచించారు. సాంఘిక కార్యాచరణలో అనుసరించే క్రమశిక్షణా పద్ధతి మాత్రమే కాక, ఆలోచనా విధానాన్ని క్రమబద్ధం చేసుకోవడం ద్వారా జీవిత విధానాన్నే అహింసా సిద్ధాంతానికి అనుగుణంగా మలచుకోవడం ఆయన సిద్ధాంతంలోని విశిష్టత. మరో మాటలో చెప్పాలంటే గాంధీజీ అహింసా సిద్ధాంతం అనేది మనసులో బాగా నాటుకొని పోవలసిన సిద్ధాంతం. ఆచరణలోనూ, ప్రవర్తనలోనూ దాని ప్రదర్శన మానసిక స్థితి బాహిర ప్రదర్శన మాత్రమే. అయితే మామూలుగా మనం హింస గురించి మాట్లాడుకునేటప్పుడు మనం చర్చించే హింస, సాంఘిక కార్యాచరణ క్రమంలో బయటపడుతున్న హింస గురించే కాని, మానసిక స్థితి గురించి కాదు.

అటు సాంఘిక కార్యాచరణలకూ, ఇటు వ్యక్తిగత కార్యాచరణకూ కొన్ని పద్ధతులను నిర్ణయించిన గాంధేయ విధానం- గాంధీజీ సిద్ధాంతాలూ ఒక పునాదిగా, మార్క్సిజం మరో పునాదిగా, ఆధునిక సాంఘిక శాస్త్రం మరో పునాదిగా తీసుకొని అధ్యయనం చేసినట్లయితే, ఈ వైఖరులను వివేచన చేసుకోవడానికీ, నూతన పద్ధతులనూ, విలువలనూ రూపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది. పునాది ఏదైనా కానీ ఈ సమస్యను గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేయడం ఈనాటి ముఖ్యావసరమనేది నిర్వివాదాంశం.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలు గాంధీజీ అన్నట్లు మెజారిటీ ఏకపక్షపాలనగా మారే ప్రమాదం ఉన్నది కనుక ప్రజాస్వామ్యంలో మైనారిటీలకు కొన్ని రక్షణలు కల్పించవలసి ఉంటుంది. పేదలు మైనారిటీలుగా రూపొందిన అమెరికాలో ఇది నేటి ప్రధాన సమస్య.

విభిన్న సమాజాల మధ్య సామూహిక హింసా చర్యలను గురించి లేదా సాంఘిక కార్యాచరణ సాధనంగా హింసను వాడటాన్ని గురించి పోల్చి చర్చించడానికి మనం పూనుకున్నప్పుడు ఆయా సమాజంలోని వ్యక్తులలో- మానవ ప్రవృత్తిలోనే హింసాయుత వైఖరులు అధికంగా ఉండటం కారణమనే నిర్ణయానికి రావడంవల్ల తరుచుగా తప్పటడుగు వేయడం జరుగుతుంది. అయితే మన సమాజంలో మొదటినుంచీ ఉండి ఇప్పటికీ కొనసాగుతూ, ఇటీవలి కాలంలో మరింత తీవ్రతను సంతరించుకున్న వైఖరులను జాగ్రత్తగా ప్రశాంత చిత్తంతో పరిశీలించినట్లయితే పై నిర్ధారణ విధిగా వాస్తవికం కానక్కర లేదని తేలుతుంది. అందువల్ల హింసా ప్రవృత్తులకు అనుకూలమైన వైఖరి పెరుగుతున్నదనుకున్నప్పుడు మనం మానసిక ప్రవృత్తినీ, సాంఘిక పరిస్థితులనూ జాగ్రత్తగా వివేచన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది. హింసాయుత వైఖరులకు ప్రధానంగా బాధ్యత వహించేవి ఈ పరిస్థితులే.

పోరాటం లేకుండా ఏ కోరికా సిద్ధించదనీ, ఏ కాస్తో హింసలేకపోతే ఏ పోరాటమూ ప్రభావము చూపదనే విశ్వాసం హింసా చర్యలు పెచ్చరిల్లడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. దీనికి ప్రధాన కారణం, మారిన పరిస్థితులకు అనుగుణంగా మన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అవసరమైనంతమేర బాధ్యతాయుత వైఖరిని పెంపొందించుకోకపోవడం. అంటే దీని అర్థం స్వాతంత్రం రాకపూర్వం ఉన్న ప్రభుత్వాలు చాలా బాధ్యతాయుతంగా ఉండేవని కాదు. అయితే అవి బాధ్యతాయుతంగా ఉండాలని ఎవరూ ఆశించలేదు. స్వపరిపాలనకు అనుకూలంగా చెప్పిన కారణాల్లో ఇది కూడా ఒకటి. ప్రజలకు మేలు చేకూర్చి, ఆర్తులను ఆదుకోవలసిన బాధ్యత గల మన ప్రభుత్వ యంత్రాంగం నేడు ప్రజల సమస్యలనూ, వారి ఆకాంక్షలను అవగాహన చేసుకొని వారికి సంతృప్తిని కలిగించే చర్యలు చేపట్టేవిధంగా ఎదగకపోవడం విచారకరం. పరిపాలనా యంత్రాంగంతో సంబంధం ఉన్న అనధికార బృందం సభ్యులు అప్పుడప్పుడూ బాధ్యతాయుత వైఖరిని ప్రదర్శిస్తున్న మాట నిజమే కానీ, సంకుచిత ప్రయోజనాలు, స్వార్థ ప్రయోజనాలను సాధించుకోవడంలో తృప్తి పడి ప్రధాన సమస్య పరిష్కారం గురించి అంతగా పట్టించుకోవడం లేదు.

## సమాజంలో అసమానతలు తొలగించాలి

### - ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి



సింహాచలం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం పద్మనాభపురం లెప్పరిసి కాలనీలో కుష్టువ్యాధి తో బాధపడుతున్న రోగులకు దుప్పట్లు, పులిహోర ప్యాకెట్లు విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు, ఏపీకళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి పద్మావతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టువ్యాధి అంటువ్యాది కాదని, మిగతా ప్రజలందరూ కూడా వాళ్లతో కలిసి మెలిసి జీవనం సాగించాలని తద్వారా సమాజంలో అసమానతలు తొలగించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శారదా బాయ్ అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ పేషెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూలంకషంగా వివరించి, వాటిని అందరూ పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,ఇంకా అదనపు సేవలు ఏమైనా అవసరమైనచో కేజీహెచ్ లో గల లెప్పరిసి వార్డులో పొందాలని ఆమె అన్నారు . ప్రభుత్వం తరఫున వారికి చెప్పుల జతను అందజేశారు. విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని ,ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పద్మావతిని ఆమె కోరార.

ఈ కార్యక్రమంలో విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు బి పద్మావతి ,జిల్లా అదనపు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శారదా బాయ్, డి యన్ యమ్ డాక్టర్ సత్య వాణి ,డి పి యమ్ వో లు స్వామి, రామకృష్ణ, ఆశ కార్యకర్త తో పాటు పేషెంట్లు పాల్గొన్నారు.

## మధురవాడ లో శాప్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం



మధురవాడ (విజయభాను న్యూస్) : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గురువారం బాలబాలికల అండర్-16 విభాగంలో జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను జిల్లా స్పోర్ట్స్ సి.ఈ.ఓ నాగేశ్వరరావు,జిల్లా బాస్కెట్ బాల్ అధ్యక్షులు సునీల్ మహంతి,చీఫ్ కోచ్ సూర్యారావు, జీవీఎంసీ జోన్-2 కమిషనర్ బొడ్డేపల్లి రాము, మారుతి బాక్సింగ్ క్లబ్ వ్యవస్థాపకులు వంకాయల మారుతి ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈబాస్కెట్ బాల్ పోటీల్లో అండర్ 16 బాలికల విభాగంలో 12 జట్లు, బాలుర విభాగంలో 3 జట్లు పాల్గొంటున్నాయని, రెండు రోజల పాటు పోటీల నిర్వహణ జరుగనుందని డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ కోచ్ పి.జగదీష్ తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో క్రీడలు ఆరోగ్య మెరుగుదలకు, దేహదారుడ్యానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు,మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు.

ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. అనంతరం అండర్ 16 బాలికల బాస్కెట్ బాల్ విభాగంలో జెడ్.పి.హైస్కూల్ చంద్రంపాలెం, ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్ జట్లు మధ్య బాస్కెట్ బాల్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో చంద్రం పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు రాజబాబు, ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఫిజికల్ డైరెక్టర్ పెంటకోట రాము, జిల్లా బాక్సింగ్ కోచ్ వంకాయల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీతం వైద్యకోర్సులలో అడ్మిషన్లు ప్రారంభం

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాలలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య కోర్సులలో 2021-22 సవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. నీట్ యుజి, పి.జి ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి జాతీయ స్థాయి మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ (ఎమ్‌సిసి) కి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ అడ్మిషన్లను నిర్వహించినట్లు జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ తెలిపారు. ఎమ్‌బిబిఎస్ సీట్ల భర్తితో పాటు ఈ ఏడాది నుంచి జాతీయ వైద్య మండలి (ఎన్‌ఎమ్‌సి) అనుమతించిన 9 ఎమ్.డి. పి.జి కోర్సులకు, 5ఎమ్.ఎస్ కోర్సులకు అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని అమె తెలిపారు.

మెడికల్ కౌన్సిలింగ్ కమిటి వెబ్‌సైట్ ద్వారా ఇతర వివరాలు పొందవచ్చునన్నారు. కాగా ప్రవేశం పొందిన పలువురు విద్యార్థులకు జిమ్సర్ ప్రో- వైస్ చాన్సలర్ డాక్టర్ సి.వి.రావు ప్రవేశ ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### జీవితం - ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...

అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...

బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...

మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

| మాసం : మాఘ; తిథి :దశమి ప.1.55; మృగశిర పూర్తి; ఉ.వ.10.19ల 12.05. | శుక్రవారం 11-02-2022 |
|---|---|

a **మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచ యాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. C **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యా ర్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందుతారు. e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. f**కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శు భకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారు లకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. i **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరి విగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తు వులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. j**మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. k **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. L **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

## ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!

### సంకీర్తన



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠ వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

### ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



## సీఎం జగనన్నను కలిసిన
# జెడ్పీటీసీ పియస్ రాజు



పరవాడ (విజయభాను న్యూస్) : విశాఖ శ్రీ శారదా పీఠం వార్షిక మహోత్సవంలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నివిశాఖ జిల్లా పరిషత్ స్టాండింగ్ ఫైనాన్స్ ఎకౌంట్ కమిటీ సభ్యులు మరియు పరవాడ మండలం జడ్పిటిసి సభ్యులు పైల సన్యాసిరాజు (పి.యస్. రాజు)పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరము దుశాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 6వవార్డు సచివాలయంను సందర్శించిన
## డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్...



కంచరపాలెం, (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 46 వార్డు పరిధి కస్తూరి నగర్, శాంతి నగర్ సచివాలయాలను డిప్యూటీమేయర్ కటుమూరి సతీష్ గురువారం సందర్శించారు . ఈమేరకు సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటరీ తో వార్డులోని జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు ,స్వచ్ఛ సర్వేక్షన్ , అభివృద్ధి పనులపై అలాగే ఓ టి ఎస్ సిస్టం పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి తీసు కుంటున్న చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు . ప్రజల సమస్యలపై తక్షణం స్పందిస్తూ ప్రభుత్వ పథకాల అందరికీ చేరేలా వాలంటియర్ లను సమన్వయ పరుస్తూ పని చేయాలని సూచించారు . కార్యక్రమంలో జీవిఎంసి కో - ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు , కె.చిన్నా, ఎన్ కృష్ణ ,కె ఈశ్వరావు, ఎన్ వి రమణ , వార్డు సిఓ వరలక్ష్మీ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ భాష వాలంటీర్ల
## అక్రమ అరెస్టులను ఖండించండి

అరకులోయ (విజయభాను న్యూస్) : ఆదివాసీ భాష వాలంటీర్ల అక్రమ అరెస్టులను ఖండించండీ సీపీఎం భాష వాలంటీర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 17 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తు ఐటీడీఏ వద్ద శాంతియుతంగ తమ సమస్యలు తెలపాలని వెళ్ళితే 100 మంది భాష వాలంటీర్లను గిరిజన సంగం, ఎస్,ఆఫ్,ఐ నాయకులను అరెస్టులు చేయడాన్ని సీపీఎం తీవ్రంగ ఖండిస్తుంది. అరెస్టు చేసిన భాష వాలంటీర్లు, గిరిజనసంగం, ఎస్,ఎఫ్,ఐ నాయకులను వెంటనే విడుదల చెయ్యాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది.

భాష వాలంటీర్లు, గిరిజన సంగం,ఎస్,ఎఫ్,ఐ నాయకులను ముందస్తుగా ఇంటింటికి వెళ్లి పోలీసులు అరెస్టులు చెయ్యడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తుంది. ఏజెన్సీలోని 700 మంది భాష వాలంటీర్లను రెన్యూవల్ చెయ్యాలని గత రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నారు భాష వాలంటీర్లను రెన్యూవల్ చెయ్యాలని ఐటీడీఏ పాలక వర్గ సమావేశంలో తీర్మానం చేసి రెండు నెలలు గడుస్తున్నా భాష వాలంటీర్లు సమస్యలు పరిష్కరించలేదు. ఏజెన్సీ ప్రజా ప్రతినిధులు భాష వాలంటీర్లు సమస్యలు పరిష్కరించాడంలో తీవ్రమైన వైఫల్యం చెందరని తక్షణమే భాష వాలంటీర్లు సమస్యలు పరిష్కరించాడానికి ప్రభుత్వనికి ఒత్తిడి చెయ్యాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లోసురేంద్ర డిమాండ్ చేశారు.

## ఎన్‌వైకెఎస్ ఆధ్వర్యంలో
## ఆత్మనిర్భర్ భారత్

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువకేంద్ర సంగటన్ (ఎన్ వై కె ఎస్) భీమిలీ బ్లాక్ ఆధ్వర్యంలో ఆనందపురం మండలం, గొట్టిపల్లి గ్రామంలో ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎబివిపి కన్వీనర్ లొడగల అచ్చిబాబు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్ ఎస్ ఎస్ ఆనందపురం ఖండ భౌథిక్ ప్రముఖ్ బాలి రవి పాల్గొనీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం గురించి యువతీ యువకులును ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఎదుర్కొని ఎలా ముందుకు సాగాలో, స్వయం సమృద్ధి ఎలా సాధించాలనీ, ఆత్మనిర్భార్ భారత్ కార్యక్రమం పై యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ ఎం గండిబోయిన సింహాచలం పాల్గొన్ని యువతీ యువకులు ఆరోగ్య సమస్యలు,జాగత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బుత్తల గురునాయుడు,ఉమ్మడి మధు, లోడగల మహేష్, బుత్తల గణేష్, ఎర్ర గణేష్,చుక్క దుర్గ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన
# అంగన్వాడీ కార్యకర్తలు

అనంతగిరి (విజయభాను న్యూస్) :మండల కేంద్రంలో వైయస్సార్ జంక్షన్ కూడలి వద్ద నుంచి అంబేద్కర్ జంక్షన్ కూడలి వరకు అంగన్వాడి అమ్మలు తీవ్ర ఆందోళన నిరసన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడి యూనియన్ అధ్యక్షులు జి కళావతి మాట్లాడుతూ ఈ నెల 21వ తారీఖున చలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నామని మండల సిడిపిఓ ఆనందరావుకి వినతి పత్రం అందించారు. అంగన్వాడి కార్యదర్శి పి .మంజుల మాట్లాడుతూ ఐసిడిఎస్ కి బడ్జెట్ పెంచాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ లో ఐదు లక్షలు వేతనంతో సగం పెన్షన్ ఇవ్వాలని, వైయస్ఆర్ సంపూర్ణ పోషణ ఛార్జీలు పెంచాలి, సంక్షేమ పథకాలు అమలుచేయాలి ,రేషన్ కార్డులు తొలగించి రాదు. హెల్పర్లు ప్రమోషన్లలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలి మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమాన వేతనం ఇవ్వాలి,

అంగన్వాడీలకు రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు పెంచాలి, హెల్త్ వర్కర్ చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి,

వేతనంతో కూడిన మెడికల్ సౌకర్యాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు అలాగే వాయిదాల్లో ఉన్న గ్రేడ్ 2 సూపర్వైజర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని వర్క్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయ కళాశాల చీఫ్ వార్డెన్‌గా డాక్టర్ దాస్
### -ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ (విజయ భాను న్యూస్): విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల చీఫ్‌వార్డెన్‌గా ఏయూ ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దాస్ సాతులూరి నియ మితులయ్యారు. గురువారం ఉదయం తన కార్యాయలంలో డాక్టర్ దాస్‌కు నియామక ఉత్తర్వులు అందజేసి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ దాస్‌ను అభినందిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

## అంగన్వాడీలకు
# కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి
### ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నాలు..




పాడేరు (విజయభాను) : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పాడేరు ఐసిడిఎస్. కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్యాస్ బిల్లులు,మెనూ ఛార్జీలు పెంచాలని, అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని,తదితర డిమాండ్లపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ. పి.అంగన్వాడీ వర్కర్స్ & వాల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు వి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ వాటిని అమలు చేయడం లేదని, కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తున్నారని గుర్తు చేశారు.ఇటీవల కాలంలో చాలా మంది అంగన్వాడీ కార్యకర్తలు అనారోగ్యంతో మరణించారని,అకుటుంబాలకు ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని, ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తామని అన్నారు.

సంఘ నాయకులు అంబలమ్మ, దేవి,లతో పాటు అధిక సంఖ్యలో అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు.



## రెండవ రోజుకు కొనసాగుతున్న
## వీఆర్ఏల దీక్ష




అరకులోయ (విజయ భాను న్యూస్) విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అరకులోయ తహసీల్దారు కార్యాలయం ఎదురుగా విఆర్.ఏ లు రిలే నిరాహారదీక్షలు రెండవ రోజు కొనసాగుతుంది.ఈ సందర్భంగా విఆర్.ఏలు సంఘం మండల కార్యదర్శి బి కొండు మాట్లాడుతూ విఆర్ఎలకు 21 వేలు వేతనం చెల్లించి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.ఇచ్చిన డిఏ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించాలని,డిఏతో కూడిన వేతనం చెల్లించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ విఆర్ఎలుగా నియమించి ఆకుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క విఆర్ఎకు విఆర్వో ,వాచ్మెన్, ఆడిటర్ పదోన్నతి కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విఆర్ఎలకు వర్తింప చేయాలని, 65 సంవత్సరాలు దాటి చనిపోయిన విఆర్ఎల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ కార్యవర్గ సభ్యులు నారాజి అప్పారావు, వీఆర్ఏలు ఎస్.గుండు, కె .గోపన్న, కె. మొత్తి, కె.సరోజిని, తిమోతి, పైడితల్లి, రుక్మిణి,బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

### వెల్కమ్ హోటల్ గుంటూరును ప్రారంభించడం ద్వారా దక్షిణ భారతదేశంలో తమ పాదముద్రికలను బలోపేతం చేసుకున్న ఐటీసీ హోటల్స్ బ్రాండ్ వెల్కమ్ హోటల్

విశాఖపట్నం : ఐటీసీ హోటల్స్ ఇటీవలనే తమ వెల్కమ్ హోటల్ గుంటూరు ను తెరిచినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటి లీడ్ ప్లాటినమ్ సర్టిఫైడ్ హోటల్ ఇది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహోన్నతమైన ఆతిధ్య కేంద్రాలలో తాజా జోడింపుగా ఈ ప్రతిష్టాత్మకమైన హోటల్ను ప్రారంభించారు. ఐటీసీ లిమిటెడ్ ఛైర్మన్ శ్రీ సంజీవ్పురి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఐటీసీ యొక్క శతాబ్దాల నాటి భాగస్వామ్యాన్ని ప్రధానంగా వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ గుంటూరులోని నూతన ప్రపంచశ్రేణి హోటల్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో అర్ధవంతమైన తోడ్పాటును అందించగలదన్నారు. ఐటీసీ హోటల్స్ యొక్క వాగ్ధానమైనటువంటి 'బాధ్యతాయుతమైన విలాసం' కు అనుగుణంగా వెల్కమ్ హోటల్ గుంటూరు, పర్యావరణ నిర్వహణ యొక్క అత్యున్నత స్థాయికి కట్టుబడి ఉంది. ఈ హోటల్లో పునరుత్పాదక విద్యుత్ను వినియోగిస్తున్నారు.

## వాలంటీర్స్ కు నియామక పత్రాలు అందజేత

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు చేతులు మీదుగా జీ.వి.ఎం. సి 2వ వార్డులో నూతంగా నియమితమైన వాలంటీర్స్ అందరికి 2వ వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందజేశారు.

## వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న
## భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి నియోజకవర్గ పరిధిలో ఐదవ వార్డ్ నగరపాలెం, చిప్పాడ, తగరపువలస,తాటితూరు, లలో పలు వివాహ కార్యక్రమాల్లో భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## జిల్లాపరిషత్ చైర్ పర్సన్ సుభద్ర
# మండలంలో సుడిగాలి పర్యటన

అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి, విజయ భాను న్యూస్. జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర అనంతగిరి: మండలం లో మంచినీటి సమస్య ని పరిష్కరించి త్రాగునీరు అందిస్తామని విశాఖ జిల్లా పరిషత్ ఛైర్మన్ సుభద్ర తెలిపారు. గురువారం నాడు అనంతగిరి మండల కొండిభా, టోకురు పంచాయతీ లలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా రెండు పంచాయతీ లో మంచినీటి సమస్య పై ప్రజలు వినతులు అందించారు. అందుకు స్పందించిన ఛైర్మన్ కొండిభా గ్రామం లో త్రాగునీరు సరఫరా కొరకు జిల్లా పరిషత్ ద్వారా నిధులు కేటాయించి పూర్తి చేస్తామని అనంతరం అస్కీమ్ ప్రారంభోత్సవం చేసి త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య ని అతి తొందరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అరకులోయ నియెజక వర్గానికి రెండు కోట్లు మంజూరు చేశామని తెలిపారు. పార్టీ లకు అతీతంగా పనిచేసి అభివృద్ధి పరుగులు పెట్టిస్తామని స్పష్టం చేశారు. అలాగే మన ముఖ్యమంత్రి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందించాలని ఉద్దేశ్యం తో ప్రతి 50 కుటుంబానికి ఒక వాలాంటిర్ ఉన్నారని మీ పనులు ఏవి ఉన్నా వారి ద్వారా చేయించుకోవాలని సూచించారు. వాలాంటిర్ చేయని పక్షం లో ఉన్నతాధికారులు కు పిర్యాదు చేయాలని తెలిపారు.

అనంతరం అనంతగిరి జిల్లాపరిషత్ సభ్యులు గంగారాజు మాట్లాడుతూ రహాదారి సౌకర్యం కల్పించి, రాబోయే వేసవిలో మంచినీటి సమస్య పరిష్కారించాలని కోరారు. తప్పక పరిష్కరిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు. గిరిజన సాంప్రదాయంగా దీంస నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ పర్యటన లో కొండిభా, టోకురు సర్పంచ్ లు పున్నమ్మ, నర్సన్న , దానియల్, మధుసూదన్, దయానిధి తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాకతో
### 5పంచాయతీలలో ఉన్న అన్ని శాఖల ఉద్యోగస్తులు
### ఊరుకులు పరుగులుతో 8 గంటలకే ఉద్యోగస్తులు విధులుకు హాజరు

అనంతగిరి (విజయభాను న్యూస్) : మండలం లో నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో గల 5,పంచాయతీల ఉద్యోగస్తులు ప్రతి రోజు ఉదయం 11గంటలకు డ్యూటీ కి వచ్చే వారు కాని హాయి గా వచ్చి వెళ్లే వారు కాని ఈరోజు పాడేరు పి. ఓ వస్తున్నారు అని గుమ్మకోట పంచాయతీ, గరుగుబిల్లి, పంచాయతీ, రో%శీ% పల్లి, ఎన్. ఆర్ పురం, భీంపోలు, పంచాయతీ ల లో ఉద్యగస్తులు ఊరుకులు పరుగులు పెట్టి ఉదయం 8గంటలకె వచ్చి హడావుడి గా విధుల్లో రావడం చాలా అరుదు అని ప్రజలు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రతీ రోజు ఇలా డ్యూటీ చేస్తే పల్లెలు అభివృద్ధి పథం లో ఉంటాయి అని ప్రజలు వాపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన అధికారులు మారటం లేదు అని తెలిపారు.

## ఏయూను సందర్శించిన
## హైకోర్టు న్యాయవాది జయ ప్రకాష్ బాబు



ఏయూ : ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.జయ ప్రకాష్ బాబు గురు వారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏయూలో జరుగుతున్న అభి వృద్ధి కార్యక్రమాల ప్రగతిని వీసీ వివరించారు. కార్యక్రమంలో అక్కరమాని వెంకట రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయప్రకాష్ బాబును వర్సిటీ తరపున వీసీ సత్కరించారు.

# భాషా వాలింటీర్స్ పోరాటం ఉధృతం...

**పోలీస్ వ్యూహాన్ని తిప్పికొట్టి, ఐటిడిఏ ముట్టడి - రెండు వైపులా నుండి ఉప్పెనగా ముప్పేట దాడి**
**పోలీసులకు వాలింటీర్ లకు మధ్య ఘర్షణ, తోపులాట - పలువురు అరెస్టులు**







పాడేరు (విజయభాను న్యూస్) : భాషా వాలింటర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. గత రెండు నెలల నుండి వివిధ రూపాల్లో భాషా వాలంటర్స్ ఆందోళనలు, నిరసనాలు తెలియజేస్తూ సామరస్యంగా పోరాటం చేస్తూ ముందుకు పోయారు. అయితే గత నెల ఐటిడిఏ పాలక వర్గ సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి వీరి సమస్య తీసుకుని వెళ్లగా సానుకూలంగా స్పందిస్తూ కొంత బకాయి విడుదల చేయాలని,పి ఓ కి ఆదేశాలు జారీచేశారు.పిఓ స్పందిస్తూ కొంత మాత్రమే విడుదల చేశారు. వీరికి నెలకు ఐదు వేల రూపాయల చొప్పున ఇస్తున్నప్పటికీ ఏడాది నుండి వీరికి ఎటువంటి అండోరియం చెల్లింపులు చెయ్యకుండా జాప్యం చేశారు.ఆందోళన చెయ్యడంతోనే రెండు నెలల బకాయి చెల్లింపు చేశారు.ఇదేంటని అధికారులను సంఘ నాయకులు అడిగితే బడ్జెట్ లేదని మేమేమి చేయలేమని చెప్పడంతో మళ్ళీ నిరసన తెలియజేస్తూ వారం క్రితం నుండి మిగిలిన బకాయి మొత్తం చెల్లించాలని రిలే నిరాహార దీక్ష చేపట్టిన విషయం పాఠకులకు తెలిసిందే... ఇంత చేస్తున్నప్పటికీ ఐటీడీఏ పిఓ గాని,అధికారులుగాని, రాజకీయ నాయకులు గాని స్పందించక పోవడంతో గిరిజన సంఘం నాయకుల నేతృత్వంలోఈ నెలా10న ఐటీడీఏ ముట్టడికి పిలుపునివ్వడంతో 11 మండలాల్లో పనిచేస్తున భాషా వాలింటిర్స్ గురువారం ఐటీడీఏ ముట్టడికి పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధపడ్డారు. గతంలో కూడా గిరిజన సంఘం పిలుపుతో ఆందోళన ఉధృతం గా మారి పోలీస్ బారికేడ్లు దాటుకుంటూ ఐటిడిఏ గేటు దాటుకుంటూ ఐటీడీఏ లోపాల చొరబడడంతో స్వల్పంగా లాఠీఛార్జి దారితీసింది. అయితే ఇదే ఉత్సాహంతో ఐటీడీఏ ముట్టడి ఉండబోతుందని భావించిన పోలీసులు మండల కేంద్రాలలోనే వారిని పసిగట్టి నిలువరించేటట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నప్పటికీ, పోలీస్ వ్యూహాలను తిప్పికొట్టి పాడేరు చేరుకోవడానికి వేరేవేరే మార్గాలను ఎంచుకుంటూ గురువారం తెల్లవారుజామునే 80 శాతం మంది పాడేరుచేరుకున్నారు.ఈ విషయం పోలీసులు పసిగట్టలేకపోయారు.11గంటలవరకు పాడేరు పట్టణమంత ఎటువంటి ఆందోళనలు గాని అల్లర్లు గాని లేదు.వాలింటిర్ల సంఖ్య తక్కువ గా కనపడటంతో పోలీసులు వీరి వ్యూహాన్ని పసిగట్టలేకపోయారు.అక్కడక్కడ బృందాలుగా విడిపోయి కొంత మంది మాత్రమే ఐటిడిఏ గేటు ముందు కన బడ్డారు. పరిస్థితిని తేలిగ్గా తీసుకొన్నారు.అదే సమయంలో రెండు వైపుల మాత్రం జన సమీకరణ తో ఉప్పెనగా పొంగి పరుగు పరుగున ఐటిడిఏ గేటు చేరుకొని కొంతమంది లోపలికి చొరబడ్డారు. వాలంటీర్స్ కట్టలు తెంచుకుని ఉన్నట్టుండి అధిక సంఖ్యలో రావడంతో పోలీసులకు అర్థం కాలేదు. సరిచేయలనే సరికే జరగ రానిది జరిగి పోయి%శీ%ది. నిలువరించ లేకపోయారు.కొంత మందిని పోలీసులు అదుపు చేసేందుకు చర్యలు తీసుకొన్నపటికి పరిస్థితి చెయ్యి దాటి ఘర్షణ, వాగ్వివాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. బలవంతంగా అరెస్ట్ చేసే క్రమంలో తోపులాట జరిగింది. కొంతమందికి స్వల్ప గాయాలు అయింది. 70 మందిని అష్ట కష్టాలతో పోలీస్ స్టేషన్ కు తరలించారు. పిఓకి వ్యతిరేకంగా నినాదాలతో ఐటిడిఏ గేటు ముందు హోరెత్తించారు. వినతి పత్రం అందజేశారు .సానుకూలంగా స్పందిస్తూ చెప్పినప్పటికీ లిఖిత పూర్వక హామీ ఇచ్చేంతవరకు ఇక్కడ నుండి కదిలేది లేదని, మాపై అక్రమఅరెస్టులు, చేసినా భయపడే ప్రసక్తే లేదని, మా బకాయి చెల్లించే వరకు పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మాకు ఇబ్బందులకు గురి చేయాలని చూస్తే సహించబోమని బీష్మించి కూర్చున్నారు. కొంత సమయం ఇస్తే మొత్తం చెల్లిస్తామని ఉన్నత అధికారులు హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా పోరాటాన్ని ఆపారు .ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు జంపరంగి.పృద్వీరాజు నాయకత్వం వహించారు.11 మండలాల నుండి వాలంటీర్స్ అధిక సంఖ్యలో పాల్గొని. ఐటిడిఏ ముట్టిడి విజయవంతం చేశారు.

# అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి



కంచరపాలెం (విజయభాను న్యూస్) : అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు, రిట్మైంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) అర్బన్ -1 యూనియన్ నాయకులు ఆర్ .అండ్.బి కూడలి వద్ద నున్న ఐ.సి.డి.ఎస్ అర్బన్ - 1 కార్యలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు .పి.ఆర్.సి అమలుపై ప్రభుత్వ ఉత్తర్వులు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్ వాడీలను, స్కీం వర్కర్లు, లక్షలాదిగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పార్ట్ టైం ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు.

ఈసందర్బంగా యూనియన్ అద్యక్షురాలు ఎం .వెంకట లక్ష్మీ మాట్లడుతూ ముఖ్యమంత్రి వైయస్ .జగన్ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణా కన్నా అధనంగా అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసారు .ప్రస్తుతం తెలంగాణ పి.ఆర్.సి లో 30 శాతం అంగన్‌వాడీలకు వేతనాలు పెంచి 5 లక్షలు రిటైర్మెంట్ ప్రకటించారని అయితే మన రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా అంగన్‌వాడీ సెంటర్లను ప్రాధమిక పాఠశాలల్లో విలీనం చేయటానికి 172 సర్క్యులర్ తీసుకుని వచ్చారని , కరోనా వ్యాప్తి సమయంలో పనిచేసి అనేక మంది చనిపోయిన కనీసం బీమా సౌకర్యం కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు . అంగన్ వాడీ సెంటర్ల నిర్వహణ కోసం రక రకాల యాప్ లను రూపొందించి మెడమీద కత్తి పెట్టి ఫోన్లు పనిచేయపోయినా, నెట్ సిగ్నల్ లేకపోయినా డౌన్ లోడ్ చేయాల్సిందేనని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. హెల్పర్ల ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ,400 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చనందున మిని వర్కర్లకీ పనిభారం పెరిగిందని అయిన వేతనాలు పెరగలేదన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ప్రకటించాలని , నూతన విద్యా విధానం రద్దు చెయ్యాలని, అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు ట్యాలు ఇవ్వాలని , వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని , టీఏ బిల్లులు, గ్యాసు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వటంతో పాటుగా వేతనంతో కూడిన మెడికల్ లీవు సౌకర్యాలు కల్పిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయాలని . రేషన్ కార్డులు తొలగించరాదంటూ కోరుతూ అర్బన్ -1 సిడిపిఓ రమణ కుమారి కి వినతి పత్రం అందజేసారు . కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి బి.తులసి, జి.కనక మహాలక్ష్మి , కె .సునీత ప్రియా పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు .

# సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతి




ఎంపికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలంలో అతి మారుమూల పంచాయతి గ్రామాలలో గిరిజనులు ఎదుర్కొం టున్న పలు సమస్యలు పరిష్కరించాలని గురువారం అరకు ఎంపి గొడ్డేటి మాధవిని యు. చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్, ప్రజలు కలిసి కోరారు. యు.చీడిపాలెం, మఠం భీమవరం పంచాయతీలో స్థానికంగా రహదారి, మంచినీరు అలాగే ఆరోగ్యపరంగా ఎదుర్కొం టున్న సమస్యలుపై ఎంపీకి రాతపూర్వకంగా వినతిపత్రాన్ని అందించారు. ఇటీవల మఠం భీమవరం పంచాయతీలో గల కాకులమామిడి, జ్యోతులమామిడి రెండు గ్రామాలకు విద్యుత్ లైన్ పూర్తిచేసి దాదాపు ఐదు నెలలు కావస్తున్నా కరెంటు సరఫరా మాత్రం ఇప్పటికీ ఇవ్వలేదని దీనిపై మేము అధికారులకు తెలియజేసిన, ఎటువంటి స్పందన లేదని, తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన విద్యుత్ సిబ్బందిని గ్రామస్తులు ప్రశ్నించడంతో మీ జిల్లాకు మేము విద్యుత్ సరఫరా చేయమని చాలా దురుసుగా సమా ధానం చెప్పారని, పై అధికారులతో మాట్లాడి మాకు న్యాయం చెయ్యమని ఎంపీని కోరామని సర్పంచ్ తెలిపారు. ఈ ఎంపీ మాధవి స్పందించి సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# భావనపాడు పోర్టు నిర్మాణానికి సిద్ధమైన ప్రభుత్వం

- పూర్తయిన టెండర్ ప్రక్రియ
- 3600 కోట్ల రూపాయలకు కాంట్రాక్టు చేజిక్కించుకున్న విశ్వ సముద్ర గ్రూప్
- భూసేకరణ ప్రక్రియకై మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో సమావేశం



శ్రీకాకుళం /పలాస (విజయభాను న్యూస్): శ్రీకాకుళం జిల్లా ప్రజల దశాబ్దాల కల బావనపాడు పోర్టు నిర్మాణానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది.గురువారం పలాస మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతు గడిచిన నెల పోర్టు నిర్మాణ టెండర్ ను విశ్వ సముద్ర గ్రూప్ చేజిక్కించుకుంది,పోర్టు నిర్మాణానికి సంబంధించి కోస్టల్ బెల్ట్ ల్యాండ్ - 122.06 ఎకరాలు,ఫారెస్ట్ ల్యాండ్ - 2.99 ఎకరాలు,రెవిన్యూ ల్యాండ్ - 66.54 ఎకరాలు,పట్టా ల్యాండ్ - 320.05 ఎకరాలు,ఉప్పుటేరు - 313.36 ఎకరాలు, రైల్ మార్గానికి - 27.84 ఎకరాలు,రోడ్ మార్గానికి - 157.16 ఎకరాలు,మొత్తంగా ు 1010 ఎకరాలు అవసరమవుతుందని డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సమర్పించారు.భూసేకరణకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, బాధితులకు అందించాల్సిన పరిహారం వంటి అంశాలపై చర్చించారు, టెండర్ ఖరారైన నేపథ్యంలో వీలైనంత త్వరగా భూసేకరణ చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అప్పలరాజు అధికారులను కోరారు. జెడ్పీ చైర్మన్ పిరియా విజయ, ఏపీ మారిటైం బోర్డ్ సీఈఓ మురళీధర్, సబ్ కలెక్టర్ వికాస్ మర్మత్, ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఇచ్చాపురం మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్, రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, సీ-కోస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# రూ.కోటిన్నర విలువైన గంజాయి పట్టివేత

జగ్గంపేట, (విజయభాను న్యూస్) : లారీలో అక్రమంగా తరలిస్తున్న రూ.కోటిన్నర విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ ఆరిటాకుల శ్రీనివాసరావు తెలిపారు. ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎస్పీకి వచ్చిన సమా చారం మేరకు మంగళవారం జాతీయ రహదారిపై కిర్లంపూడి మండలం కృష్ణావరం టోల్‌ప్లాజా వద్ద విశాఖ వైపు నుంచి వస్తున్న లారీ, కారును తనిఖీ చేశారు.

లారీలో 1,419 కిలోల గంజాయి గుర్తించారు. మార్కెట్‌లో దీని విలువ రూ.కోటిన్నర ఉంటుం దన్నారు. విశాఖకు చెందిన తుమ్మల వెంకటేశ్వరరావు, మహారాష్ట్రకు చెందిన ప్రతాప్ చోప్టేలను అదుపులోకి తీసుకున్నా మన్నారు. మరో ముగ్గురు నిందితులు జయ శ్వాల్, రవీంద్రబాబు, రాంబాబు పరారీలో ఉన్నారన్నారు. వీరి కోసం ప్రత్యేక పోలీసు బృందం గాలిస్తుందన్నారు.

# ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య



మృతుడు పాపాయ్ గిరి
(ఫైల్ ఫొటో)

పరవాడ (విజయభాను న్యూస్) :ప్రేమ విఫలమవ్వడంతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫార్మాసిటీలోని సియాంక్ ఫార్మా కంపెనీలో బుధవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పరవాడ సీఐ పెద్దిరెడ్ల ఈశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన పాపాయ్ గిరి (21) సియాంక్ ఫార్మా కంపెనీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. తన సోదరుడైన బుబాయ్ గిరితో కలిసి తాణాంలో అద్దెకు ఉంటున్నాడు. రోజూ మాదిరిగానే బుధవారం పాపాయ్ గిరి విధులకు హాజరయ్యాడు. కంపెనీ మొదటి అంతస్థు పైకి వెళ్లి అక్కడి ఇనుప రాడ్డుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు గత కొంతకాలంగా స్వస్థలానికి చెందిన యువతితో ప్రేమలో ఉన్నాడు. ఇటీవల ఆ యువతికి వేరొకరితో పెళ్లి నిశ్చయ ఎమవ్వడంతో వారం రోజులుగా పాపాయ్ గిరి మనస్తాపంతో ఉన్నాడు. తనకు ఆ యువతి దక్కదన్న ఉద్దేశంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఓటీఎస్

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఒన్ టైం సెటిల్ మెంట్ కింద చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పరిశ్రమలు, ఎగుమతుల ప్రమోషన్ కమిటీ ఆయన అధ్యక్షతన గురువారం జివిఎంసి కమిషనర్ లక్ష్మీషా, జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008 నుండి 2020 వరకు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన పారిశ్రామిక వేత్త లు ప్రాజెక్టుల కింద తీసుకున్న ఫ్లాట్ ల్లో ప్రాజెక్టులు అమలు చేయకుండా రద్దు అయిన కూడా అలాంటి వారికి ఎలాంటి వడ్డీ లేకుండా చెల్లిస్తే అదే ఫ్లాట్ లో ఖాళీగా ఉంటే అక్కడ లేదా అదే ఎస్టేట్ లో ఖాళీ లేకపోతే వేరొక ఎస్టేట్ లో మంజూరు చేస్తామన్నారు. దీని కోసం మార్చి 31 లోగా ఎపిఐఐసి లో లేది సచివాలయం ఉన్న సెల్ లో ఎస్సీ ఎస్టీ లు నమోదుచేసుకోవాలని వివరించారు. నమోదు చేసుకున్న వారికి 3 నెలల్లో ఫ్లాట్స్ కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. 8 కోట్ల 49 లక్షల 94 వేల 917 రూపాయలు పారిశ్రామిక రాయితీలకు కేటాయించారు.

పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగరాజు మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ, ఇండస్ట్రియల్ పార్క్‌లో ఫ్లాట్స్ కేటాయింపులు, తదితర వాటి గూర్చి వివరించారు. ఆటోనగర్ లో శ్రీనగర్ నుండి ఆర్చ్ వరకు 5 కిలో మీటర్ల రోడ్డు కావాలని ఇండస్ట్రియల్ యాజమాన్యం కోరగా రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని జివిఎంసి కమీషనర్ కు సూచించారు.

పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ యతిరాజు, వ్యవసాయ వ్యవసాయ శాఖ జెడి లీలావతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్ఇ సత్యనారాయణ, తదితర అధికారులు, పారిశ్రామిక వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి పెంపు ఉత్తర్వులు రద్దు చేయాలి

**- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి**

**- పోలీసుల గృహ నిర్బంధాలను, అక్రమ అరెస్టులను దాటుకుని ధర్నా చౌక్ చేరుకున్న నిరుద్యోగులు, యువకులు విద్యార్థులు**

**-విద్యార్థి, యువజన సంఘాల ధర్నా కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలియజేసిన ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు**




కాకినాడ (విజయభాను న్యూస్) : ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి వయసు పెంపుదల చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం పిలుపులో భాగంగా కాకినాడ ధర్నా చౌక్ సెంటర్లో నిరసన చేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 15 మండలాల్లో విద్యార్థి, యువజన సంఘాలు అక్రమంగా అరెస్టు చేసిన వందలాది మంది నిరుద్యోగులు, యువకులు స్వచ్ఛందంగా రోడ్డు మీదకు వచ్చారు. కాకినాడ నగరం మొత్తం పోలీసుల బందోబస్తుతో నిండిపోయిన నగరంలో వివిధ పనులు చేసుకునే వాళ్లుగా, మార్కెట్లో కూరగాయలు కొనుక్కునే వారిగా నిరుద్యోగులు అందరూ ఇంద్రపాలెం లాకుల దగ్గరకు చేరుకొని ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2,35,794 ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని, ఎస్.ఎఫ్.ఐ, పీ.డీ.ఎస్.యూ, ఏ.ఐ.వై.ఎఫ్, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగు యువత, నిరుద్యోగులు ఆధ్వర్యంలో కాకినాడ ధర్నా చౌక్ దగ్గర భారీ ధర్నా నిర్వహించారు. ప్రోగ్రాసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపుదల చేసిన ఉత్తరం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఉద్యోగులు వయోపరిమితి పెంచాలని కోరలేదని ప్రభుత్వ పెంచిందని అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన ఖాళీ పోస్టుల నియామకాలు భర్తీ చేయకుండా ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంచటం ఏంటని జగన్ ప్రభుత్వం పై విమర్శ చేశారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో 40 వేల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వ నిర్ణయంతో 40 లక్షల మంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇ పోలీస్ డిపార్ట్మెంట్ లో ప్రతి సంవత్సరం 6500 పోస్టు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ మూడు సంవత్సరాలు అయినా అమలు చేయడం లేదని అన్నారు జగనన్న ప్రభుత్వం మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం చెప్పుకుంటూ ప్రతి విషయంలో ప్రభుత్వ హామీలను నిలబెట్టుకోవడం లేదని అన్నారు. నిరుద్యోగులు పెద్ద ఎత్తున పోరాడాలని ఈ పోరాటాలకు శాసనమండలి లోపల బయట పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మద్దతు ఉంటుందని అన్నారు. ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి. రాజా, ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి సిహెచ్ సతీష్ పీ.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధూ, టీ.ఎన్.ఎస్.ఎఫ్ కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు మణికంఠ, తదితరులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల లబ్ధి కోసం ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్ పోస్టుల భర్తీ చేస్తా మాని, పోలీసులు వార్షికోత్సవ ఉత్సవాల్లో పోలీసు పోస్టులు భర్తీ చేస్తామని హామీలను గుర్తించి నిరుద్యోగుల ఓట్లను మలచుకుని గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయకుండా, కేవలం సచివాలయ ఉద్యోగాల తోనే ప్రభుత్వ వ్యవహారాలన్నీ నడిపిస్తున్నాడు తప్ప, మెగా డీఎస్సీ లేదు, పోలీస్ ఉద్యోగాలు లేవు, గ్రూప్ వన్ గ్రూప్ టూ లాంటి ఉద్యోగాలు కూడా లేకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 25 లక్షల పైబడి నిరుద్యోగులు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం జనవరి లో కూడా నూతన జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పడం జరిగిందని, కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ కూడా కేవలం ఒక్కసారి మాత్రమే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి అందులో డీఎస్సీ టీచర్ పోస్టులు పెట్టకపోవడం దారుణమని, ఉద్యోగాలు కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు ఆశలు, అడియాశలు అయిన సందర్భంగా జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం అన్ని రంగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఉద్యోగస్తులకు మరో రెండేళ్లు వయోపరిమితి పెంచి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారనీ, కాబట్టి జగన్మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగుల వయో పరిమితిని పెంచాలని, ఉద్యోగస్తుల వయో పరిమితి తక్షణమే తగ్గించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉద్రిక్తంగా మలిచి ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.

# 13న ఘంటసాల స్వర నీరాజనం

**- పోస్టర్ ఆవిష్కరించిన డీఐజీ రంగారావు**




విశాఖ సిటీ (విజయభాను న్యూస్): ఘంటసాల 48వ వర్ధంతి సందర్భంగా ఈనెల 13న ఘంటసాల స్వర నీరాజనం పేరిట నిర్వహిస్తున్న సంగీత విభావరిని జయప్రదం చేయాలని విశాఖ రేంజ్ డీఐజీ ఎల్.కె.వి రంగారావు కోరారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసిషన్ ఆధ్వర్యంలో 13 న సాయంత్రం 6 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో జరగనున్న కార్యక్రమ వివరాలతో రూపొందించిన వాల్ పోస్టర్ ను గురువారం ఉదయం సిరిపురం లోని డీఐజీ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఎన్.కె మహంతి మాట్లాడుతూ ఇరవై తొమ్మిదేళ్ల క్రితం స్థాపించబడిన ఈ సంస్థ ఈ ఏడాది ప్రముఖ గాయకుడు, న్యూ రోషన్ లాల్ ఆర్కెస్ట్రా అధినేత కె. రాజేంద్ర ప్రసాద్ కు ఘంటసాల స్మారక పురస్కారం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వంశీ కృష్ణ శ్రీనివాస్, వి.ఎం.ఆర్.డి.ఎ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల తదితరులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ, కోశాధికారి కె.ఎస్ ప్రకాశరావు, సీనియర్ న్యాయవాది ఎస్.ఎస్.ఎన్. రాజు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్ జిఎమ్ గీతం సందర్శన



సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్): ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ (రిసోర్సెస్, గవర్నమెంట్ రిలేషన్, బ్యాంక్ ఎస్యూరెన్స్) కామిరెడ్డి చంద్రరెడ్డి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం తేది:10-02-2022న సందర్శించారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ విశ్వవిద్యాలయం ప్రగతిని వివరించారు. ఇండియన్ బ్యాంక్‌తో గీతంకు గల అనుబంధం ఎంతో ప్రత్యేక మైనదని కొనియాడారు. బ్యాంక్ జనరల్ మేనేజర్ కామిరెడ్డి చంద్రారెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేకరన్, గీతం ఛీఫ్ ఫైనాన్స్ అఫీసర్ రవిశంకర్ శ్రీనివాస్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ పై అవగాహన కల్పించండి


**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): వార్డులోని ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షణ్ పై అవగాహన కల్పించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 37వ వార్డు పరిధిలోని రెల్లి వీధి, జబ్బరి తోట, పెయిందొర పేట, కొత్త జాలారి పేట, ఎవిఎన్ కాలేజి ప్రధాన రహదారి తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ జానకిరామ్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వార్డులో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో మొదటి ర్యాంకే లక్ష్యంగా అందరూ కలసికట్టుగా పనిచేసి మన నగరాన్ని, మన వార్డును, మన వీధిని సుందరంగా ఉంచుకోవాలని నగర ప్రజలకు సూచించారు. వార్డులో తడి-పొడి మరియు ప్రమాదకరమైన చెత్తను వేరు వేరు గా తీసుకోవాలని, పారిశుధ్య కార్మికులను పిన్ పాయింట్ వారిగా సర్దుబాటు చేయాలని, ఎవ్వరికి నిర్దేశించిన పనిని వారికే కేటాయించి పారిశుద్యాన్ని మెరుగుపరచాలని, సేక్రరించిన చెత్తను వెంటవెంటనే డంపింగు యార్డుకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కార్యదర్శులు, శానిటరీ అధికారులు అందరూ కలసి ప్రతి రోజూ స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీని నిర్వహించాలని ఆదేశించారు. యూజర్ చర్జీలపై ప్రజలకు అవగాహన కల్పించి, యూజర్ చార్జీల వసూలును వేగవంతం చేయాలని ఆదేశించారు. పెయిందొర పేటలో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వార్డులో దుకాణాల ముందు స్టిక్కరుతో కూడిన చెత్త డబ్బాలు కనిపించడం లేదని, చెత్త డబ్బాలు లేని దుకాణాదారులకు అపరాధరుసుం వసూలు చేయాలని, అపరాధ రుసుం చెల్లించని దుకాణాలను తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. జాలరి పేటలో ప్రధాన రహదారిలో కాలువకి జాలీ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. రెల్లి వీధి, జబ్బరి తోటలో ఉన్న సామాజిక మురుగు దొడ్డు ఎవ్వరూ ఉపయోగించనందున వాటిని తొలగించి వాటి స్థానంలో కమ్యునిటీ హాలు నిర్మించాలని, పెయిందొరడోర్ పేట కొత్త అగ్రహారంలో నిరుపయోగంగా ఉన్న ఫిషింగ్ హార్బర్ వారి ఖాళీ స్థలంలో కళ్యాణ మండపం నిర్మించుటకు హార్బర్ అధికారులతో మాట్లాడి వారి నుండి స్థల సేకరణ చేయాలని, ఎవిఎన్ కాలేజి ప్రధాన రహదారిలో ఉన్న కళ్యాణ వేదికపై మొదటి అంతస్తు నిర్మించాలని, ఎవిఎన్ కాలేజి ప్రధాన రహదారి లో రెండు స్పీడ్ బ్రేకర్లు, సిసి కెమారాలు ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ జానకిరామ్ కమిషనర్ దృష్టికి తీసుకు రాగా కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ వార్డులో మీరు తెలిపిన ప్రతి సమస్యకు అంచలంచెలుగా పరిష్కరిస్తామని తెలియజేశారు.

# హోదాకు ప్యాకేజీ ప్రత్యామ్నాయం కాదు

- చంద్రబాబు తప్పుడు నిర్ణయంతో రాష్ట్రానికి తీరని నష్టం
- నిరుద్యోగులకు వెన్నుదన్నుగా జగన్ ప్రభుత్వం
- రికార్డు స్థాయిలో రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ
- జగన్ వెంటే జనం అని తెలుసుకో బాబు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఏపీకి ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోందని, హోదాకి ప్రత్యేక ప్యాకేజీ ఏ విధంగానూ ప్రత్యామ్నాయం కాదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ప్యాకేజీకి అంగీకరించి చంద్రబాబు చారిత్రాత్మక తప్పిదానికి పాల్పడ్డాడని అన్నారు. కామర్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సు మేరకు ఇప్పటికైనా ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్యాకేజీకి చంద్రబాబు అంగీకరించడంతోనే హోదా బదులు ప్యాకేజీ ఇచ్చామని కేంద్రం వాదిస్తోందని, చంద్రబాబు చేసిన ఘోర తప్పిదానికి రాష్ట్రం ఎంత మాత్రం నష్టపోకూడదని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని రాష్ట్ర ప్రజల తరుపున డిమాండ్ చేసారు. దేశ చరిత్రలో ఎక్కడా, ఏ ప్రభుత్వమూ చేయని రీతిలో సీఎం జగన్ నిరుద్యోగ అభ్యర్థులకు మేలు చేకూరుస్తున్నారని, 2019 నుంచి ఇప్పటివరకు మొత్తం 6,03,756 పోస్టులను భర్తీ చేశారని అన్నారు. కొత్తగా 1,237 పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేయడంతో పాటు పరీక్షల నిర్వహణకు ఏపీపీఎస్సీ ద్వారా ఏర్పాట్లు చేసిందని అన్నారు. 2008 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు సైతం ముఖ్యమంత్రి న్యాయం చేసారని గుర్తుచేసారు. నేటి ఆధునిక ప్రపంచంలో విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించి వారిని సన్నద్ధం చేయాలని ఈ మేరకు ఏపి స్కిల్స్-వాట్స్ అప్-ఎన్ ఎస్ డి సి ఇండియా డిజిటల్ స్కిల్స్ అకాడమి ప్రోగ్రాం ఈ విషయంలో ప్రశంసనీ యమైన చొరవచూపిందని, విద్యార్థులకు అవసరమైన ఉపాధి నైపుణ్యాలను అందజేయడంతో పాటు వ్యాపార వేత్త అలోచనా ధోరణి పెంపొందిస్తోందని అన్నారు.

ఆరిపోయిన నిప్పును రాజేయడానికి పచ్చ పేపర్లతో ఎంతగా గాలి కొట్టినా లాభం లేదని, జనం మీవెంట ఉంటే కదా బాబూ అగ్గి రాజుకునేది అని ఎద్దేవా చేసారు. అనుకుల మీడియా ఉంటే చాలన్న భ్రాంతిలోకి ఎప్పుడు జారిపోయారో అప్పుడే మీ పతనం మొదలైందని. ఆరిన జ్వాల ఎప్పటికీ ఎగసిపడదని తెలుసుకోవాలని అన్నారు. వయసు మీద పడిందని ఇక రెస్ట్ తీసుకోండని హితవు పలికారు.

# అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి



మర్రిపాలెం (విజయభాను న్యూస్): అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) అర్బన్ -1 యూనియన్ నాయకులు ఆర్ .అండ్.బి కూడలి వద్ద నున్న ఐ .సి.డి.ఎస్ అర్బన్ - 1 కార్యలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు .పి.ఆర్.సి అమలుపై ప్రభుత్వ ఉత్తర్వులు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్ వాడీలను, స్కీం వర్కర్లు, లక్షలాదిగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పార్ట్ టైం ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ఈసందర్భంగా యూనియన్ అద్యక్షురాలు ఎం .వెంకట లక్ష్మీ మాట్లడుతూ ముఖ్యమంత్రి వైయస్ .జగన్ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణా కన్నా అధనంగా అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసారు .ప్రస్తుతం తెలంగాణ పి.ఆర్.సి లో 30 శాతం అంగన్‌వాడీలకు వేతనాలు పెంచి 5 లక్షలు రిటైర్మెంట్ ప్రకటించారని అయితే మన రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదని ఆవేదన వ్యక్తం చేసారు . ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా అంగన్‌వాడీ సెంటర్లను ప్రాధమిక పాఠశాలల్లో విలీనం చేయటానికి 172 సర్క్యులర్ తీసుకుని వచ్చారని , కరోనా వ్యాప్తి సమయంలో పనిచేసి అనేక మంది చనిపోయిన కనీసం బీమా సౌకర్యం కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు . అంగన్ వాడీ సెంటర్ల నిర్వహణ కోసం రక రకాల యాప్ లను రూపొందించి మెడమీద కత్తి పెట్టి ఫోన్లు పనిచేయపోయినా, నెట్ సిగ్నల్ లేకపోయినా డౌన్ లోడ్ చేయాల్సిందేనని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. హెల్పర్ల ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ,400 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చనందున మిని వర్కర్లకీ పనిభారం పెరిగిందని అయిన వేతనాలు పెరగలేదన్నారు.

# విశాఖ శారదాపీఠంలో సుబ్రహ్మణ్య ఆరాధన



- నాలుగో రోజూ కొనసాగిన రాజశ్యామల యాగం
- వేదోక్తంగా షణ్ముఖ యాగం
- వేడుకగా వల్లీ కళ్యాణం
- సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రథోత్సవం

విశాఖపట్నం / పెందుర్తి ( విజయభాను న్యూస్): విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాలు నాలుగో రోజూ కొనసాగాయి. గురువారం సుబ్రహ్మణ్య స్వామి ఆరాధనా పూర్వకంగా ఉత్సవాలను నిర్వహించారు. పీఠాధిపతుల ఉపాసనా దైవం వల్లీ దేవసేన సమేత షణ్ముఖ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేసారు. స్వయంజ్యోతి మండపంలో షణ్ముఖ యాగం జరిగింది. మరోపక్క యాగశాలలో రాజశ్యామల యాగాన్ని కొనసాగించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి యాగంలో పాల్గొని కలశాలకు పూజలు చేసారు. లోక కళ్యాణార్థం చేపట్టిన చతుర్వేద పారాయణ కార్యక్రమాన్ని పండితులు కొనసాగించారు. వీటితో పాటు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం వేడుకగా సాగింది. వందలాది మంది గిరిజనులు ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, తప్పెట గుళ్ళు, భజన బృందాలు వెంట రాగా సుబ్రహ్మణ్యుని రథోత్సవం కనులపండువగా సాగింది. పీఠం తూర్పు ద్వారం వద్ద ప్రారంభమైన ఉత్సవం చినముషిడివాడ, పెందుర్తి , బీఆర్‌టీఎస్ రహదారి మీదుగా తిరిగి పీఠానికి చేరుకుంది. అనంతరం వల్లీ దేవసేన సమేత షణ్ముఖ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య వేడుకగా వల్లీ కళ్యాణాన్ని నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున వల్లీ కళ్యాణంలో పాల్గొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆదాధిస్తే మనోధైర్యం కలుగుతుందన్నారు. భక్తులకు సంతానప్రాప్తి, ఉద్యోగ ప్రాప్తి కలగాలని ప్రార్థిస్తూ ఏటా పీఠం వార్షికోత్సవాల్లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆరాధిస్తున్నట్లు వివరించారు.



విశాఖ శ్రీ శారదాపీఠం ప్రాంగణంలోని శమీవృక్షం వద్ద పీఠాధిపతుల పూజలు



దాసాంజనేయ స్వామి విగ్రహానికి హారతులిస్తున్న పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి



రాజశ్యామల అమ్మవారి విశేష అలంకరణకు హారతులు ఇస్తున్న పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి. స్వామీజీ వెంట ఉత్సవాల్లో పాల్గొన్న వైవీ సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత, మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు తదితరులు.



విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాల్లో పాల్గొని పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి




మేధా దక్షిణామూర్తి విగ్రహానికి హారతులిస్తున్న పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు.



విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులకు అభివాదం చేస్తున్న వేదపండితులు



రాజశ్యామల యాగంలో పీఠాధిపతుల ప్రత్యేక పూజలు



విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాలు గురువారం సుబ్రమణ్యేశ్వర స్వామి ఆరాధనా పూర్వకంగా సాగాయి. వేడుకల్లో భాగంగా సుబ్రమణ్యేశ్వర స్వామికి రథోత్సవం నిర్వహించారు. నైవేద్యం పెట్టి, కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర ప్రారంభించారు. విశాఖ శ్రీ శారదాపీఠం భక్తులు, గిరిజనులు పెద్దఎత్తున రథోత్సవానికి హాజరయ్యారు. భజన బృందాలు, తప్పెటగుళ్ళు, కోలాటాలతో రథోత్సవం కోలాహలంగా సాగింది.



విశాఖ శ్రీ శారదాపీఠం ప్రాంగణంలోని షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత ప్రత్యేక పూజలు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com